# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 30 డిసెంబరు , 2025 | పేజీలు : 06




వివరాలు మెయిన్‌లో

**సూర్యాపేట జిల్లాలో యూరియా కొరత లేదు**

# ఆలేరు అభివృద్ధిపై అసెంబ్లీలో 'అయిలయ్య' గళం

### రెవెన్యూ డివిజన్‌గా ఆలేరు.. రఘునాథపురం కొత్త మండలంగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/యాదాద్రి :** శాసనసభలో ఆలేరు నియోజకవర్గ రూపురేఖలను మార్చేలా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గట్టిగా తన వాదనను వినిపించారు. నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్షలను సభ దృష్టికి తీసుకెళ్తూ, పలు కీలక ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఆలేరు ప్రాంత ప్రజల 20 ఏళ్ల సుదీర్ఘ పోరాటాన్ని సభ దృష్టికి తీసుకువస్తూ, ఇది కేవలం ఒక డిమాండ్ మాత్రమే కాదు, ఈ ప్రాంత ప్రజల భావోద్వేగం అని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రం వేగంగా విస్తరిస్తోందని, ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత వేగంగా అందాలంటే ఆలేరును వెంటనే రెవెన్యూ డివిజన్‌గా మార్చాలని ఆయన



కోరారు. యాదాద్రి జిల్లాలో 17 మండలాలు ఉన్నా, కేవలం రెండు రెవెన్యూ డివిజన్లే ఉండటం వల్ల ప్రజలు పరిపాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆలేరును డివిజన్గా చేస్తే పాలన ప్రజల ముంగిటకు చేరువవుతుంది. దీనివల్ల స్థానికంగా పారదర్శకమైన పాలన అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజపేట మండలం భౌగోళికంగా చాలా పెద్దదని, అందులోని రఘునాథపురం గ్రామాన్ని ప్రత్యేక మండలంగా తీర్చిదిద్దడం వల్ల పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖా మంత్రులను కోరారు. నియోజకవర్గంలోని పలు మండలాల్లో ప్రధాన గ్రామాలకు అనుబంధంగా ఉన్న హామ్లెట్ గ్రామాల్లో రేషన్ సౌకర్యం లేకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 'రేషన్ కోసం మైళ్ల దూరం వెళ్లలేక వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.''ప్రతి హామ్లెట్ గ్రామంలో ప్రజల ముంగిటకే సరుకులు అందేలా కొత్తగా రేషన్ డీలర్ షాపులను ఏర్పాటు చేయాలి.' అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. సభ ప్రారంభానికి ముందు అసెంబ్లీకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అటవీ, దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖతో కలిసి స్వాగతం పలికారు.

# శాసనమండలిలో ట్రిపుల్ ఆర్ ప్రస్తావన

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** నేడు జరిగిన శాసన మండలిలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఓఆర్ఆర్ నుండి త్రిపుల్ ఆర్ వరకు సమాంతర దూరం తీసుకోకుండా ఫార్మ కంపెనీలను కాపాడడానికి ఒక్కొక్క చోట్ల ఒక విధంగా కిలోమీటర్ల పరిధి సమాంతరంగా తీసుకోకుండా ఫార్మా కంపెనీల మెప్పు పొందేందుకు అలైన్మెంట్ మార్చారని ఎమ్మెల్సీ మాట్లాడారు. బహిరంగ మార్కెట్లో ఏ రేటైతే ఉంటుందో ఆ రేటుకు తగ్గ మూడింతలు రైతులకు ఇవ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపిన భూ నిర్వాసితులు శాసనమండలిలో త్రిబుల్ ఆర్ పై మాట్లాడిన ఎమ్మెల్సీకి భూనిర్వాసిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కోసం రైతుల పక్షాన మాట్లాడేందుకు కమ్యూనిస్టు ఎమ్మెల్సీ ఉండడం అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ భూ నిర్వాసితుల కమిటీ చింతల దామోదర్ రెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి, జాల వెంకటేశం, బద్దుల సుధాకర్, బోరం ప్రకాష్ రెడ్డి, మల్లేష్ సురుకంటి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

# లారీ ఓనర్లకు వెసులుబాటు కల్పించాలి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే వీరేశం ప్రస్తావన



**ప్రజాపక్షం/నకిరేకల్ :** లారీ ఓనర్లపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీలో కోరారు. శీతాకాల సమావేశాల్లో భాగంగా ఈ అంశాన్ని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు.ఆరు సంవత్సరాలు పైబడిన లారీలకు ఫిట్నెస్ రీన్యూవల్ విషయంలో సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన తెలిపారు.గతంలో వెయ్యి రూపాయలుగా ఉన్న రీన్యూవల్ ఫీజు,కేంద్ర ప్రభుత్వ నిబంధనల కారణంగా ప్రస్తుతం ప్రతి ఏడాది సుమారు ముప్పై వేల రూపాయలకు పెరిగిందన్నారు.ఇది లారీ ఓనర్లకు భారంగా మారిందని, వారికి వెసులుబాటు కల్పించాలని ఆయన కోరారు.రామన్నపేటలో గతంలో శంకుస్థాపన చేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ఇంకా అనుమతులు రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సాంక్షన్ ఇచ్చి పనులు ప్రారంభించాలని,ఆసుపత్రి ప్రారంభమైతే పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయనిఆయన పేర్కొన్నారు.

# పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ

### సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు గోదా శ్రీరాములు డిమాండ్



వివరాలు మెయిన్‌లో

# టైపింగ్‌లో ప్రపంచ రికార్డు

### చెర్వుఅన్నారం రామ్‌చరణ్‌కు అవార్డు

**ప్రజాపక్షం / నకిరేకల్ (కట్టంగూర్):** నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన దెందె చైతన్య కవిత కుమారుడు, విద్యార్థి దెందె రామ్‌చరణ్ టైపింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ రికార్డు సాధించిజిల్లాకుగర్వకారణంగా నిలిచాడు. కేవలం 48 సెకన్లలో 100 ఇంగ్లీష్ పదాలను కంప్యూటర్ కీబోర్డు ద్వారా టైప్ చేసి అంతర్జాతీయ ప్రపంచ అత్యుత్తమ రికార్డులు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఈ ఘనతను రామ్‌చరణ్ 2025 అక్టోబర్ 13న హైదరాబాద్ నుంచి సాధించాడు. అప్పటికి అతని వయస్సు 12 సంవత్సరాలు 11 నెలలు మాత్రమే. చిన్న వయసులోనే టైపింగ్‌లో అసాధారణ ప్రతిభను ప్రదర్శించడం విశేషంగా నిలిచింది.గత ఐదేళ్లుగా కంప్యూటర్ కీబోర్డు వినియోగంలో నిరంతర సాధన చేస్తూ వచ్చిన రామ్‌చరణ్ ప్రస్తుతం హబ్సిగూడలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. అతని తండ్రి పోలీస్ శాఖలో ఉద్యోగిగా హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగాఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు రామ్‌చరణ్‌కు సర్టిఫికేట్, మెడల్ అందజేశారు. మెడల్ అందుకోవడంతో కుటుంబసభ్యుల్లోఆనందోత్సాహాలువెల్లివిరిశాయి. ప్రతిభ చాటిన రామ్‌చరణ్‌ను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం తదితరులు అభినందనలు తెలిపారు.





# చట్ట సభల్లో బిసిలకు 50శాతం, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యం

### బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆర్‌డిఒకు వినతి

**ప్రజాపక్షం/కోదాడ:** చట్ట సభల్లో బిసి రాజర్వేషన్లు 50శాతం, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేంత వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని జిల్లా ఎఐటియుసి కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య లు అన్నారు. సోమవారం కోదాడ ఆర్డీవో కార్యాలయం ముందు బిసిహక్కుల సాధన సమితి ఆందోళనలో జరిగిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో జరగనున్న మున్సిపల్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇక ముందు జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోగా దేశ వ్యాప్తంగా చట్టసభల్లో అసెంబ్లీ, పార్లమెంట్‌కు బిసి కులాల వారికి 50 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని బిసి కులాల ఉద్యమ పోరాట ఫలితాలు ఒక్కొక్కటిగా సాధించుకున్న ఈ తరుణంలో ఈ ఉద్యమాన్ని ఇలాగే కొనసాగించి 2028లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, 2029లో జరగనున్న లోక్ సభ ఎన్నికలు గాని బిసి కులాల వారికి చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటాన్నితీవ్రతరం చేస్తామని వెల్లడించారు. బిసి హక్కుల సాధన సమితి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకటరమణచారి, నిగిడాల వీరయ్య, కుమార్, భాస్కర్, మోషన్, జానీ పాల్గొన్నారు.



## బాలల హక్కులను కాపాడే బాధ్యత అందరిది

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బాలల హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్‌నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని 17వ వార్డులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలలకు ఉన్న అన్నిరకాల హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, బాల్యం అంటే వారి శారీరక, మానసిక, అపరిపక్వత సమయంలో పిల్లలకు రక్షణ, సంరక్షణ, చట్టపరమైన రక్షణ చాలా అవసరమన్నా. లైంగిక వేదింపులకు గురవుతున్న బాలలకు న్యాయ సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, వార్డు ఆఫీసర్ రమ్య, అంగన్‌వాడి టీచర్ నర్మద, ఏఎన్ఎం భాగ్యమ్మ, ఆశా వర్కర్ అనిత, ఆర్‌పీ నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా బాంధవుడు రాగ్యానాయక్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజలతో నిత్యం మమేకమైన, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన ప్రజాబాంధవుడు ధీరావత్ రాగ్యానాయక్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ చీఫ్ విప్ ధీరావత్ భారతి రాగ్యానాయక్ అన్నారు. సోమవారం రాగ్యానాయక్ 29వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సాగర్ రోడ్డులో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పగిడి రామలింగయ్యయాదవ్, చిలుకూరి బాలకృష్ణ, ముదిరెడ్డి నర్సిరెడ్డి, బెజ్జం సాయి, మాలోతు దశరద్‌నాయక్ పాల్గొన్నారు.

## ఆంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/చివ్వెంల :** నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్ అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 6 గంటల నుంచి వాహనాల తనిఖీతోపాటు డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు కూడా నిర్వహించబడుతాయని చెప్పారు. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది, వేడుకలు జరుపుకునే వారు కుటుంబంతో కలిసి ఇంట్లోనే ఉత్సవాలు జరుపుకోవడం మంచిదన్నారు. పిల్లలపట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్‌కు వాహనాలు ఇవ్వకూడదన్నారు. టపాసులు, డిజెలు నిషేధమని స్పష్టం చేశారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెనర్సర్‌లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్దకాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డంపింగ్ యార్డ్ తరలించాలని వినతి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నారాయణగిరి రోడ్డులో ఉన్న మోడల్ స్కూల్ పక్కన ఉన్న డంపింగ్ యార్డును తరలించాలని కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి పగడాల శివ తహసిల్దారుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆయన మాట్లాడుతూ స్కూల్ వెనకాల ఉన్న డంపింగ్ యార్డ్‌లో చెత్తని తగలబెట్టినప్పుడల్లా ఆ పొగ నేరుగా స్కూల్‌లోకి రావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ చెత్త వల్ల వచ్చే దుర్వాసనతో విద్యార్థులు స్కూల్లో కూర్చునే పరిస్థితి లేకుండా మారిందని సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతగల్ల నరసింహ, గోరుగంటి ముత్యాలు, కొత్త బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా వెంకష్ ముదిరాజ్

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా చౌదర్ పల్లి గ్రామ సర్పంచ్ కూర వెంకష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా ధీరావత్ బెబి రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి బుడుమ వెంకష్, ప్రచార కార్యదర్శి ఇస్లావత్ కృష్ణ, సహాయ కార్యదర్శిగా నోముల రాంరెడ్డిలను సోమవారం మండల కేంద్రంలోని ఓం శివ ఫంక్షన్‌లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకష్ గౌడ్, మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ బాల నరసింహ, ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన సర్పంచులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల సమస్యలపై ప్రతినిత్యం పోరాడుతూనే ఉంటానని ఆయన అన్నారు. సర్పంచులు బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్య ప్రదర్శనతో మెస్మరైజ్ చేసిన బడుగు నికిత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో బడుగు నిఖిత తన కూచిపూడి నృత్య ప్రదర్శనతో సభికులందరిని మెస్మరైజ్ చేసింది. రాజనాల కళాతరంగిని వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఆమె చేసిన అభినయం అందరిని కట్టిపడేసింది. రంగస్థలం కళాకారుల ఆత్మీయ సమ్మేళనం, టీవీ కళాకారుల పురస్కారాలలో పాల్గొన్న ముఖ్య అతిథులూ కళాకారుల మధ్య ఆమె ప్రదర్శించిన కూచిపూడి నృత్యాన్ని చూసి అందరూ ప్రశంసిస్తూ అభినందించారు. అసాధారణ ప్రతిభతో కూచిపూడి నాట్యంలో తను చేస్తున్న సాధన రాష్ట్ర వ్యాప్తంగా అనేక వేదికలపై అద్భుత ప్రదర్శనలు చాలా మంది ఔత్సాహిక యువతీ యువకులకు ఎంతో ప్రేరణగా నిలుస్తున్నారని నిర్వాహకులు కొనియాడుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవలే ప్రపంచ పుణ్యక్షేత్రమైన తిరుపతి, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కూడా నాట్య ప్రదర్శనలు ఇచ్చి ఆలయ సీఈవోలచే గౌరవించబడ్డారు. కళాకారిణి తండ్రి శివ శంకర్ గోపాలపురం పీఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. తల్లి వరలక్ష్మి కి కూడా డాన్స్‌లో ప్రవేశం ఉంది.



## జూకంటి మధుని సన్మానించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులుగా గెలవడం గర్వంగా ఉందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ అన్నారు. ఆయన సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం యువజన కాంగ్రెస్ మోటకొండూరు మండల ఉప అధ్యక్షుడుగా మండలంలో యువకుల సమస్యలపై కొట్లాడి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మోటకొండూరు 12 వార్డు సభ్యులుగా పోటీ చేసి బారి మెజారిటీతో గెలిచిన జూకంటి మదును జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, అసెంబ్లీ అధ్యక్షుడు మంగ కిరణ్‌లు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని అన్నారు. జూకంటి మదు మాట్లాడుతూ నా సేవలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్‌గా సీటు ఇవ్వడం అలాగే మా వార్డు ప్రజలు నన్ను నమ్మి గెలిపించడం సంతోషంగా ఉందన్నారు. నా మిద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తు నా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందుస్తానని తెలిపారు. యువజన కాంగ్రెస్ నాయకులను సన్మానించి జిల్లా అధ్యక్షుడుకి, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. యువజన కాంగ్రెస్ నాయకులు బుగ్గ మహేష్, రేగు రమేష్, ఆలేటి ఉమేష్ పాల్గొన్నారు.






## ప్రజలకు అందుబాటులో ఉచిత ఫ్రీజర్

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** అక్షర ఫౌండేషన్, సూర్యాపేట ఆధ్వర్యంలో ఎస్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్స్ సూర్యాపేట సౌజన్యంతో తుంగతుర్తి గ్రామ, పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత ఫ్రీజర్‌ను తుంగతుర్తి గ్రామ పంచాయితీ కార్యాలయానికి సంకినేని రవీందర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సామాజిక స్పృహ కలిగి ఉండాలని, పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశ్యంతో ఫ్రీజర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైకుంతదామ యాత్ర వాహనం త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. అక్షర ఫౌండేషన్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫ్రీజర్ కావల్సిన వారు 95159 38163, 7036259922 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబు, ఉపసర్పంచ్ యలగందుల శ్రీను, పంచాయితీ కార్యదర్శి మడిపెద్ది శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## 'అంగన్‌వాడీ పిల్లలం' పాటకు ప్రశంసా పత్రం



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ అక్కెనపల్లి ఇందిర స్వయంగా రచించి పాడిన వీడియో పాటకు 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్ 2025' నిర్వహించిన పోటీలలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సోమవారం నిర్వహించిన ఫెస్టివల్‌లో ప్రముఖ నిర్మాత దిల్ రాజు, సంస్థ మేనేజింగ్ డైరక్టర్ ప్రియాంక చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కాగా ఈ పాటకు ఇదే గ్రామానికి చెందిన భీష్మాచారి దర్శకత్వం వహించగా, మరొక అంగన్‌వాడీ టీచర్ అరుణతో పాటు బాలలు నటించారు. అంగన్‌వాడీ పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, దీనికారణంగా పిల్లల ఎదుగుదల, ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా అందిస్తున్న సేవలు లాంటి అంశాలతో వీడియో పాటను రూపొందించడం జరిగింది. వీరికి గ్రామ ప్రముఖులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## ఫ్లై ఓవర్ పూర్తి చేయాలని నిరసన

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ ప్రజా పోరాట సమితి నాయకులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో పాల్గొన్న సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి మాట్లాడుతూ రోడ్డు పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా పనులు ముందుకు సాగక పట్టణ ప్రజలు, రహదారిపై ప్రయాణించే వాహనదారులు అనేక వ్యయ ప్రయాసలకు గురౌతున్నారన్నారు. సర్వీస్ రోడ్డులో జాతీయ రహదారిపై వాహనాలు తిరగడం కారణంగా అనేక ప్రమాదాలు వాటిల్లుతున్నాయన్నారు. రోడ్లు గుంతలమయమై వాహనాలు చెడిపోతున్నాయన్నారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలో ఈ సమస్య గురించి పట్టించుకుని సత్వరం రోడ్డు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని అన్నారు.





## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎర్ర సోమిరెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ఆత్మకూర్‌ఎం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా లింగరాజు పల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి ఎన్నిక అయ్యారు. మండల బిఆర్‌ఎస్, బిజెపి పార్టీల సర్పంచ్‌లు మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశమై మండల ఫోరం అధ్యక్షులుగా లింగరాజుపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాఘవపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా నర్రాముల రామలింగయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, మాజీ జెడ్పిటిసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య పాల్గొన్నారు.

## నేషనల్ అంబేద్కర్ సేన జిల్లా అధ్యక్షుడిగా రాము



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** నేషనల్ అంబేద్కర్ సేన జిల్లా అధ్యక్షునిగా మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన కాసుల రాముని జాతీయ అధ్యక్షులు మన్నె శ్రీధర్ రావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాలూకా రాజేష్, ఆ సంఘం సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఐను సస్పెండ్ చేయాలని కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

**ప్రజాపక్షం/చింతలపాలెం :** కర్ల రాజేష్ మృతికి కారణమైన ఎస్ఐ సురేష్ రెడ్డిని, పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారంతో మండల కేంద్రమైన చింతలపాలెంలో ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు చింత్రాల బాలచంద్రుడు మాట్లాడుతూ రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి సస్పెండ్‌ను అధికారికంగా ప్రకటించేంత వరకు నిరాహార దీక్షలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు పెద్దఎత్తున కొనసాగుతూనే ఉంటాయని ప్రకటించారు. ఈ దీక్షకు గ్రామ శాఖ అధ్యక్షులు చింతిరాల గోపి, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు రామారావు, నాగరాజు, ప్రభాకర్, శ్రీను, కొండలు, రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఇబ్బందిగా ఇందిరమ్మ ఇల్లు

### కలెక్టర్‌ను కలిసిన తీరని సమస్య





**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 77 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ నివాస గృహాలు మంజూరయ్యాయి. అందులో దాదాపు పూర్తికా వస్తున్నవి కానీ మండల కేంద్రానికి చెందిన గడ్డం యాదగిరి (యాది) తండ్రి నరసింహకు అందరిలాగే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. అధికారులచే మంజూరి పత్రం అందుకున్నాడు. అప్పటి పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో ఆధార్ నెంబర్ తప్పుగా నమోదు చేయడం కారణంగా జియో కోఆర్డినేటర్ అనుమతించకపోవడం కారణంతో ఆయనకు ఇందిరమ్మ ఇల్లు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బేస్మెంట్ కూడా పూర్తయినది. గృహ నిర్మాణ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక అధికారిని కలిసిన ఫలితం లేదు. చివరకు కలెక్టర్‌ను కూడా కలిశారు. అయినా నా సమస్యకు పరిష్కారం దొరకలేదు అని ఆయన వాపోయారు. నాలాంటి చదువుకున్న వారికే ఇలా జరిగితే ఇక గ్రామాలలో సామాన్య ప్రజల సంగతేంటని అన్నారు. ఇప్పటికైనా సాంకేతిక పరిజ్ఞానం లేని అధికారుల వల్లనే ఇలా జరిగి ఉంటుందని ఈ సమస్య ఇక తీరదా.. తీరేది ఎన్నడో... నని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు మంజూరు కావడంతో కాస్తో కూస్తో ఉన్న పాత ఇల్లును పూర్తిగా నేలమట్టం చేసి చలికి నా కుటుంబం భార్య పిల్లలు మా నాన్న మా అమ్మ మేమందరం చలితో అనారోగ్య పాలవుతున్నాం. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇందిరమ్మ ఇల్లు సాంకేతిక సమస్యలు తీర్చి సమస్య తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దాతలు ముందుకు రావడం అభినందనీయం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ ఓలంపట్ల సైదమ్మ లింగయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని యుపిఎస్ దోసపహాడ్ పాఠశాల యందు రూ.2 లక్షల ఖర్చుతో కొండేటి రామాంజమ్మ లింగారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడైన జానకిరెడ్డి మంజుల నిర్మించిన కళావేదిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల నోడల్ అధికారి వస్త్రం నాయక్ మాట్లాడుతూ దోసపాడు గ్రామంలో దాతలు పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు పిండిగ నర్సయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దాతలను శాలువాలు, బొకెలతో సన్మానించారు. ఆదర్శ పాఠశాల చైర్మన్ పందిరి రేణుక వీరస్వామి, దొంగరి సుధాకర్, దొంగరి పద్మ అశోక్, దొంగరి యుగంధర్, మేకల శ్రీనివాస్, చెన్ను ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన బోరు



**ప్రజాపక్షం/కోదాడ(అనంతగిరి):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని బిసి కాలనీలో తాగునీటి శాశ్వత పరిష్కారం కోసం సోమవారం గ్రామ సర్పంచ్ కంటు లాజర్, ఉప సర్పంచ్ గింజుపల్లి జగ్గయ్య బోరు ఏర్పాటు చేశారు. మూడవ వార్డులో అనుకూలమైన స్థలం వద్ద బోరు వేస్తున్నట్లు ఈ బోర్డు వల్ల మూడో వార్డుతో పాటు 2,4,5 వార్డులకు తాగునీటి సమస్య పరిష్కారం లభిస్తుందన్నారు. రాబోయే వేసవికాలంలో ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు బోరు మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. పూర్తిస్థాయిలో గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని, సమస్య ఏదైనా ఉంటే తక్షణ పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సీనియర్ నాయకులు గింజుపల్లి రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉయ్యాల వీరయ్యగౌడ్, వార్డు మెంబర్లు శీలం శ్రావణి నాగేంద్రబాబు, గాదె మాధవి గోపి, గాదె కల్పన, గింజుపల్లి మురళి, కోలిచటం వెంకన్న, సొంపంగు తిరపయ్య, సొంపంగు సహదేవ, ఉపేందర్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రాగ్యా నాయక్ సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** లాంబాడి జాతికి మాజీ ఎమ్మెల్యే రాగ్య నాయక్ చేసిన సేవలు మరువలేనివని ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ చివ్వెంల మండల అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బంజారా భవన్‌లో ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్ అధ్యక్షతన రాగ్య నాయక్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన లంబాడీల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. మావోయిస్టుల కాల్పుల్లో ఆయన మరణించడం లంబాడ జాతికి తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్, ప్రతి లంబాడి బిడ్డ కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లావుడ్య బాలాజీ నాయక్, భూక్యా మహేష్ నాయక్, వివి నాయక్, అజయ్ నాయక్, బబ్బులాల్ నాయక్, ధారసింగ్ నాయక్ పాల్గొన్నారు.

## భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం (డిసెంబర్ 30) జరగనున్న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కల్పించిన సౌకర్యాల ఉచిత బస్సు సౌకర్యం మంగళవారం తెల్లవారుజామున గంటలు 3:30 నుండి గరుడ వాహన సేవ ముగిసే వరకు. కొండ కింద ఉన్న వైకుంఠ ద్వారం (రింగ్ రోడ్డు) నుండి కొండపైకి చేరుకోవడానికి భక్తుల కోసం ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు.స్థానికులకు అంతరాలయ దర్శన సమయ మార్పు ప్రతి మంగళవారం స్థానికులకు కల్పించే అంతరాలయ దర్శన సమయంలో ఈ వారం మార్పు చేసారు. సాయంత్రం గంటలు 3:30 నుండి 4:00 వరకు మాత్రమే స్థానికులకు దర్శనం కల్పించబడుతుంది. భక్తులు, స్థానిక ప్రజలు ఈ మార్పులను గమనించి దేవస్థాన సిబ్బందికి సహకరించవలసిందిగా కోరడమైనది.

## నట్టల నివారణ మందులను వాడాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలంలోని నాంచారిపేట గ్రామంలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న గొర్రెల, మేకలకు నట్టల నివారణ మందులను సరఫరాను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్ అన్నారు. గ్రామంలో 1065 నట్టల మందుల వ్యాక్సిన్‌లు పంపిణీ చేసిన సందర్భంగా బీరప్ప గొర్రెల కాపరి సంఘం అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలన్నారు. గొర్రెల, మేకల యజమానులు నట్టల నివారణ కొరకు వ్యాక్సిన్ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోపశువైద్య సిబ్బంది ఎల్ఎస్ఏ మహేందర్ యాదవ్, అనిత, ఉప సర్పంచ్ గంధమల్ల రేణుక, కప్పే స్వామి, బెల్లీ జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ కప్పే మల్లేష్, గంధ మల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వర్ణగిరికి ప్రముఖుల రాక

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా యాదాద్రి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రేపు ప్రముఖుల సందడి నెలకొననుంది. ప్రభుత్వ సలహాదారుడు వేమ్ నరేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, శాసనమండలి చైర్మన్ గుప్త సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముక్కోటి ఏకాదశిలో పాల్గొననున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఎందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ప్రముఖులతో పాటుగా భక్తులకు కూడా స్వామివారి దర్శనం కలిగే విధంగా పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.

## వైజ్ఞానిక ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని విజయ విద్యా మందిరంలో డిసెండర్ 30, 31వతేదీల్లో జరగనున్న వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లను జిల్లా విద్యాధికారి అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి సుమారు 350 ఎగ్జిబిట్లను ప్రదర్శనకు విద్యార్థులు ఉంచబోతున్నారని, వాటిని తిలకించడానికి వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు. ఈనెల 30, 31 తేదీలలో జరుగుప్రదర్శనకు సంబంధించిన ఏర్పాట్లన్ని పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్య సైదానాయక్, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, వివిధ మండలాల విద్యాధికారులు, వివిధ మండలాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు .గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భాస్కర్ ముదిరాజ్

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని ఎర్ర వరం గ్రామానికి చెందిన భాషబోయిన భాస్కర్‌రావును హైదరాబాద్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాషబోయిన భాస్కర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ముదిరాజులను ఒకతాటిపై తీసుకొని వచ్చి సంఘమును బలోపేతం చేస్తానన్నారు. ముదిరాజులను బిసి డి నుంచి బిసి ఏ లోకి మార్చుటకు గాను ముదిరాజులకు ప్రత్యేకమైన కార్పోరేషన్ ఏర్పాటు చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. నా నియమాకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్‌ఎస్ నేతలపై ఆరోపణలు సహించం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** బిఆర్‌ఎస్ నేతలపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు అని బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు దేవగిరి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ అర్హత లేని వారు మానేతలపై విమర్శలు చేస్తే నియోజకవర్గంలో తిరుగనీయం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పూజారి సైదులు, బాబు మహాజన్, గూడెపు పరమేష్, సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, గజ్జెల్లి రవి, గూడెపు పరమేష్, గూడెపు మహేష్, కూరాకుల పున్నం, బోయపల్లి కంట్లం, కంచి మచ్చగిరి, కురిమిండ్ల కరుణాకర్, గూడెపు సురేష్, గజ్జెల్లి బాబు, ఎలిజాల దయాకర్, కుథాటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బోయపల్లి సురేందర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు

**ప్రజాపక్షం/చండూరు:** నల్లగొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామం మాజీ సర్పంచ్ బోయపల్లి సురేందర్ గత సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. మృతుడు సురేందర్ పెద్ద కుమారుడు బోయపల్లి రాజేష్ డిసెంబర్ 11న జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందారు. చిన్న కుమారుడు బోయపల్లి రమేష్ బిగ్ టీవి నల్లగొండ జిల్లా స్టాఫర్‌గా కొనసాగుతున్నాడు. సోమవారం తుమ్మలపల్లి గ్రామంలో హాలియా సిఐ సతీష్ రెడ్డి , చండూరు జర్నలిస్టులు కలిసి మృతుడు బోయపల్లి సురేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిఐ సతీష్ రెడ్డి , సర్పంచ్ బోయపల్లి రాజేష్ , రమేష్ , జర్నలిస్టులు బొడ్డు సతీష్ గౌడ్, కురుపాటి శ్రవణ్, కర్నాటి వెంకటేశం , గంట శ్రీను, బోయపల్లి రమేష్ , జక్కలి నాగరాజు, మాదగోని ఆంజనేయులు పాల్గొన్నారు.



## కంచనపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా అడ్డ గూడూరు మండలం కంచనపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ గ్రామ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు సోమవారం నల్లగొండ పట్టణంలోని ఆర్టిసి ఆర్ఎం కార్యాలయంలో ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంచరపల్లి గ్రామానికి గత ఐదు సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇట్టి విషయాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రీజినల్ మేనేజర్‌కి లెటర్ రాయడం జరిగిందని ప్రజల సౌకర్యార్థం గట్టుసింగారం, కంచనపల్లి గ్రామాల నుండి వెళ్లాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై తాము ఆర్టిసి రీజినల్ మేనేజర్ ని కలిసి కంచన పెల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందని దీనిపై ఆర్ ఎం వెంటనే స్పందించి కంచనపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గ్రామ ఉప సర్పంచ్ బెల్లి శ్రీకాంత్ యాదవ్,మాజీ ఎం పిటిసి ఎస్.కె జహంగీర్,వార్డ్ మెంబర్లు చేపూరి అనిల్,చెడె నాగేష్,చెడె కిషోర్,నల్ల లింగయ్య తదితరులున్నారు.

## భౌతికశాస్త్రంతో ఎంతో భవిష్యత్ ఉంది




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** భౌతికశాస్త్రంతో ఎంతో భవిష్యత్ ఉందని హైదరాబాద్ కు చెందిన మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాయిని పవన్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల భౌతికశాస్త్ర విభా గ ఆధ్వర్యంలో బియ్యస్సీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరు కన్యమ్మ ఫౌండేషన్ అనే సంస్థ ద్వారా పేద విద్యార్థులకు ఉచితంగా ఎంఎస్సీ ఫిజిక్స్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ లో గత పది సంవత్సరాలుగా కోచింగ్ అందజేయుచున్నారు. మొట్టమొదటిగా మీపై మీరు నమ్మకాన్ని కలిగి ఉన్నట్లయితే ఏదైనా సాధించవచ్చు అన్నారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ఎస్ఎస్సి రైల్వే బ్యాంక్ రిక్రూట్మెంట్ మొదలగు వాటిలో ఏవిధంగా విద్యార్థులు ప్రిపేర్ అయినట్లయితే ఉద్యోగాలు సాధించవచ్చును అందులో కొన్ని కీలకమైనటువంటి సూచనలు చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుండే పి ల్లలు ప్రణాళికాబద్ధంగా చదువుకొని జాతీయ స్థాయి సంస్థల్లో సీట్లు సంపాదించాలని సూచించారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ బియ్యం, వస్త్రాలు పంపిణీ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణంలోని శాంతి నగర్ లెప్రసీ కాలనీ, లెప్రోసి హెల్త్ సెంటర్, అంబేద్కర్ లేప్రోసి కాలనీలలో కుష్టి వ్యాధిగ్రస్తులకు నల్లగొండ డిఎస్పి కే శివరామిరెడ్డి బియ్యం, నూతన వస్త్రలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ వారు చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు.సంస్థ వారు గత 28 సంవత్సరాలు నుండి కుష్టి వ్యాధిగ్రస్తులకు అనేక రకాలుగా మెడికల్ క్యాంపులు, బియ్యం, భోజనం, బట్టలు , నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేసినారు. ఈ నూత న సంవత్సరంలో 2300 కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు బియ్యం నూతన వస్త్రలు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, బచ్చల సౌర్య, క్రిస్టఫర్ ,అంబికా సిస్టర్, ఎర్నెస్ట్ పాల్, సంస్థ సిబ్బంది జాన్, రమేష్, రాము, సుధాకర్ పాల్గొన్నారు.

## యువ చైతన్య ర్యాలీతో ప్రత్యర్థుల గుండెల్లో దడ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన యువ చైతన్య కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నింపిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువ చైతన్య కార్యక్రమం ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి పార్టీ శ్రేణులంతా నల్లగొండ నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా 3,000 వేల మందికి పైగా తరలివచ్చారని అన్నారు.యువ చైతన్య కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పార్టీ శ్రేణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.తనకు ఎలాంటి పదవి వచ్చినా రాకపోయినా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో ఇదే ఉత్సాహంతో పని చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ఆర్‌టిఏ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు జహంగీర్ బాబా, మామిడి కార్తీక్ గాలి నాగరాజు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/హాలియా:** గ్రామపంచాయతీలో అభివృద్ధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు భాగస్వాములు కావాలని హాలియా ఎంపీడీవో సుజాత కోరారు. సోమవారం అనుముల మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్లకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి కి కృషి చేయాలని తలంపుతో ఇటీవల వాటికి ఎన్నికలు నిర్వహించారు. అనంతరం 24 గ్రామపంచాయతీలో సర్పంచ్ లకు శాలువాతో మండల అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలంలోని గ్రామపంచాయతీలకు ప్రజా ఆశీర్వాదంతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు భోదిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంస్థ అధ్యక్షులు సీత భాస్కర్ కమిటీ సభ్యులతో కలిసి శాలువా మెమెంటోలతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ముఖ్య అతిధిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలు మెజారిటీతో గెలిపించినందుకు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములై ప్రజా సేవ చేసి ఆదర్శ ప్రజా ప్రతినిధులుగా వన్నె తేవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి బ్యాంక్ డైరెక్టర్ ఏలే హరిశంకర్, ఉపాధ్యక్షులు కొయ్యద లింగస్వామి, కడవేరు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా చింతల రామకృష్ణ, సహాయ కార్యదర్శులు దొర్నాల బాలరత్నం, రణం రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఎరువుల కొట్టులో లేని యూరియా యాప్‌లో ఎక్కడ దొరుకుతుంది

**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** షాపులో లేని యూరియా యాపులో ఎక్కడ దొరుకుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడి ప్రభుత్వంపై ఎక్కడ చెడ్డ పేరు వస్తుందోనని రేవంత్ ప్రభుత్వం ముందుగానే యాప్ అని మాయమాటలు చెబుతున్నారని,నిజంగా రైతులపై ప్రేమ ఉంటే డిసెంబర్ లోనే రైతుబంధు వేయాలని, అదేవిధంగా యూరియా కొరత లేకుండా చూడాలని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు ఇచ్చి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు రాకపోవడంతో ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలను ఆలస్యం చేసే విధంగా,సహకార చైర్మన్ లను నామినేటెడ్ గా ఎంపిక చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా చేసేది ప్రజాపాలన అయితే ఎంపీటీసీ,జడ్పిటిసి, స్థానిక సహకార సంఘం ఎన్నికల నిర్వహించి రుజువు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఇసుక బాయ్ గూడెం ఉప సర్పంచ్ వల్లపు దాసు సంధ్య శేఖర్,ప్రశాంత్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ ప్రేమ విందు

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలోని వివిధ గ్రామాల క్రిష్టియన్ సోదర సోదరిమణులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు పాల్గొని క్రిష్టియన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి జయలక్ష్మి , ఆర్ఐ ఆసీప్, సర్పంచులు భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, నాయిని అమరావతి రామచంద్రారెడ్డి, పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్, జెన్నె సిద్దులు, మహేష్, వెంకట్ రెడ్డి, లత స్వామి, సరిత, లింగారెడ్డి, నాగేష్, పాస్టర్‌లు సుదాకర్, యాకూబ్, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.





## యువత క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మత్తుపధార్థాలు, తక్కువ కాలంలో సులువుగా వచ్చే డబ్బులకు ఆశపడకుండ యువతరం చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగందర్ రెడ్డి, సి.ఐ నవీన్ కుమార్, ఎస్.ఐ అజ్మీరా రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హైద్రాబాద్ రోడ్డులో, అఖండ ఫ్యామిలి రెస్టారెంట్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన బాక్సు క్రికెట్ మైదానంను రిబ్బన్ కట్ చేసి వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు, ఎలిమినేటి సాయి, బూడిద మంజుల మల్లేష్ యాదవ్, బత్తుల మమత విజయ్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, ఏరుకొండ రాము, మురళి, భాను, అందుగుల శ్రీను, సైదానాయక్ పాల్గొన్నారు.

## సమాఖ్య భవన స్థల పరిశీలన



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల పరిషత్తు కార్యాలయము ఆవరణలో నిర్మించనున్న మండల సమాఖ్య కోల్డ్ స్టోరేజీ భవనాల స్థలాన్ని సోమవారం తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ పరిశీలించారు. ఉపాధి హామీ నిధులతో ఈ భవనాలను నిర్మించుటకు స్థల సేకరణ సరిహద్దుల అంశాలను అధికారులతో చర్చించారు. త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏపిఎం వెంకటేష్.ఆర్ ఐ పాండురంగారెడ్డి పంచాయితీ కార్యదర్శి ఎండి యూసుఫ్ పాల్గొన్నారు.

## అభిలాష్ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/దేవరకొండ:** ఘనంగా ఎమ్మెల్యే బాలు నాయక్ కుమారుని జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ జడ్‌పిటీసీ అరుణ సురేష్ గౌడ్ దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ జ్యోతి ప్రసన్న దంపతుల తనయుడు నేనావత్ అభిలాష్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం దేవరకొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ నివాసంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎం.ఏ.సిరాజ్ ఖాన్,దేవరకొండ మాజీ జడ్పీటీసీ మరుపాకుల అరుణ సురేష్ గౌడ్ లు అభిషేక్ నాయక్ కు శాలువా పూలమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సైక్లింగ్ రాష్టస్థాయిలో రమ్యకుగోల్డ్ మెడల్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మండల పరిధిలోని కంచనపల్లికి చెందిన రమ్య సైక్లింగ్ లో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రమ్యను అభినందిస్తూ సైక్లింగ్‌లో జాతీయ స్థాయిలో సైతం రాణించాలని, రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయిలో ఆడేందుకు అర్హత సాధించిన రమ్యకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. రమ్య చిన్నప్పుడే తండ్రిని కోల్పోగా తల్లి కూలీ పనులు చేస్తూ డిగ్రీ చదివిస్తున్నది.హైదరాబాదులోని సరోజినీ నాయుడు వనిత కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న రమ్య సైక్లింగ్‌పై ఆసక్తితో ప్రైవేట్ లో సైక్లింగ్ నేర్చుకొని హైదరాబాదులో నిర్వహించిన ఖేలో ఇండియా సైక్లింగ్ లో పాల్గొనడం జరిగింది.సైక్లింగ్‌లో రమ్య ప్రతిభను గుర్తించిన జిల్లా యువజన సర్వీసులు,క్రీడల అభివృద్ధి అధికారి సోమవారం జిల్లా కలెక్టర్ తో రమ్య జాతీయ స్థాయిలో పాల్గొనే విషయం చర్చించగా జిల్లా కలెక్టర్ రమ్యను అభినందిస్తూ జాతీయస్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనేందుకు గాను జిల్లా యంత్రాంగం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడలు అభివృద్ధి అధికారి అక్బర్ అలీ ఉన్నారు.

# ఆత్మవిశ్వాసమే విజయానికి మూలం




**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఆత్మవిశ్వాసంతో పాటు నిరంతర శ్రమ ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని లయన్స్ క్లబ్ గవర్నర్ రేపాల మదన్ మోహన్ రావు అన్నారు. సోమవారం తాటికల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యువ వికాసం కార్యక్రమంలో భాగంగా జరిగిన వ్యక్తిత్వ వికాస శిక్షణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకొని క్రమశిక్షణతో కృషి చేస్తే విజయం తప్పదన్నారు. విద్యార్థులు భయాన్ని దూరం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ ప్రజ్ఞాపురం వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు సైదులు, శంకర్ రెడ్డి, యర్ర మాద అశోక్, సాయికుమార్, నిమ్మల పిచ్చయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పందుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, డాక్టర్ సాగర్ల సత్తయ్య, లొట్లపల్లి కోటయ్య,నూకల జానయ్యతదితరులు పాల్గొన్నారు.

# వరిసాగులో రైస్ 360 కార్బన్ ప్రాజెక్టు



**ప్రజాపక్షం/నకిరేకల్ (కట్టంగూర్) :** వాతావరణ మార్పును తగ్గించే లక్ష్యంతో వరి సాగులో ఆధునిక నీటి నిర్వహణ, యాంత్రీకరణ విధానాలను ప్రోత్సహించేందుకు కార్బన్ మింట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో రైస్ 360 కార్బన్ ప్రాజెక్టు అమలు చేస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పిండిపోలు వెంకట్ తెలిపారు. ఈ ప్రాజెక్టును గోల్డ్ స్టాండర్డ్ కింద నమోదు చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. వ్యవసాయ ఖర్చులు తగ్గించడం, ఎరువుల వినియోగాన్ని నియంత్రించడం లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా చెరువు జమలపాలెం గ్రామంలో ఈ ప్రాజెక్టు అమలులో ఉందని తెలిపారు.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం ఐటిపాముల వద్ద 450 ఎకరాల్లో, కట్టంగూర్ ఎఫ్‌పీఓ ద్వారా ప్రాజెక్టు ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎడబ్ల్యూడి నీటి పొదుపు పద్ధతులు, శా)య యాంత్రీకరణ, మీథేన్ ఉద్గారాల తగ్గింపు, నీటి వినియోగ సమర్థత, రైతుల ఆదాయ వృద్ధి లక్ష్యంగా క్లైమేట్‌స్మార్ట్ వరి సాగును ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు నమోదు ప్రక్రియలో భాగంగా జనవరి 30న ఉదయం 11 గంటలకు ఐటిపాముల గ్రామంలోని గంగదేవి గూడెం కట్టంగూర్ ఎఫ్‌పిఓ లో ప్రజా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, స్థానిక ప్రజలు హాజరై తమ సూచనలు తెలియజేయాలని ఆయన కోరారు.

# హ్యాండ్‌బాల్ రాష్టస్థాయికి ఎవిఎం విద్యార్థిని




**ప్రజాపక్షం/నకిరేకల్ :**నకిరేకల్ పట్టణంలోని ఏవీఎం హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న తేజశ్రీ విద్యార్థిని రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నిమ్మల శంకర్ గౌడ్ సోమవారం తెలిపారు.ఇటీవల కట్టంగూరు మండలంలోని చెరువు అన్నారం హైస్కూల్ గ్రౌండ్ లో జరిగిన 69వ ఎస్‌జిఎఫ్ఐ ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 14 బాలబాలికల సెలక్షన్స్‌లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈనెల 27 నుండి 29 వరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 14 బాల బాలికల హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్నట్లు తెలిపారు.తమ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం పట్ల ఏవీఎం కళాశాల అధినేత కందాల పాపి రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కందాల స్వప్న శ్రీకాంత్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నిమ్మల శంకర్,ఉపేందర్,జితేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నల్లగొండ, నకిరేకల్ లయన్స్ క్లబ్, నవ్య క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో పాఠశాల విద్యార్థులకు, గ్రామస్తులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ దంత వైద్య నిపుణులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్, పాఠశాల హెచ్‌ఎం వీరారెడ్డి,ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ వై మోహన్ రెడ్డి, నల్లగొండ, నకిరేకల్ లయన్స్, నవ్య క్లబ్ అధ్యక్షులు పిచ్చయ్య, రేపాల సతీష్, ఎన్ రమాదేవి, సర్పంచ్ గాదరి జయమ్మ రాఘవులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు అప కర్మలకు స్థలం కేటాయించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బ్రాహ్మణులకు ముఖ్యమైన అపర కర్మలకు స్థలం కేటాయించాలని అఖిల బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలో కిరాయి ఎండల్లో ఉంటూ కాలం చేసే బ్రాహ్మణులకు అపరకర్మ లు చేయుటకు, దహన సంస్కారాలు నిర్వహించే విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని, హైందవ సంృతి సాంప్రదాయాన్ని కాపాడే బ్రాహ్మణులకు ధూప దీప నైవేద్యం పథకంలో ప్రాధాన్యత పెంచాలని వృత్తిని కొనసాగించడానికి జీవనోపాధి కల్పించడానికి దోహదపడే విధంగా ఎండోమెంట్ ద్వారా రిక్రూట్ అయిన ధూప దీప నైవేద్య పథకంలో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. మైనార్టీల మాదిరిగానే ప్రభుత్వం సహకరించి అపర కర్మాలకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బొల్లా వేణుగోపాలరావు, గౌరవ అధ్యక్షుడు దోమల పెల్లి శశిధర్, గౌరవ సలహాదారుడు పులిజాల యాదగిరి రావు, భాస్కర్, రాయిని నవీన్ శర్మ,రాఘవ శర్మ. ఫణి ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## నేల ఆరోగ్యంపై అవగాహన

**ప్రజాపక్షం/డిండి:** డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో సోమవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేల ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.నేల నమూనాలను ఎలా సేకరించాలో,పంట వైవిధ్యీకరణ ,నేల కాలుష్యం, నీటి కాలుష్యం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, మొక్కల సమగ్ర పోషక నిర్వహణ సంభంధిత విషయాలపై మండల వ్యవసాయ అధికారి రెహానా విద్యార్థులకు అవగహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో డిండి క్లస్టర్ ఏఈఓ వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఉపయోగించుకోవాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ:** నిరాశ్రయులు, బిచ్చగాళ్లు, ఫుట్ పాత్ లపై పడుకునేవారు చలి తీవ్రతకు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఉన్న నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఉదయం 5 గంటలకే ఆమె నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నిరాశ్రయులకు ఏర్పాటు చేసిన వసతి,డార్మెటరీలు, మంచాలు, దుప్పట్లు తదితర సౌకర్యాలను పరిశీలించారు. అంతే కాక నిరాశ్రయుల వసతి కేంద్రంలో ఉన్న వారితో మాట్లాడి సౌకర్యాల పై ఆరా తీశారు.పట్టణంలో అనేక మంది నిరాశ్రయులు,బిచ్చగాళ్లు, ఫుట్ పాత్ పై పడుకునేవారు ఉన్నారని, ప్రస్తుతం చలికాలం కారణంగా చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వీరందరూ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ఇందుకు గాను అక్కడక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ని, మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.ప్రస్తుతం నిరాశ్రయుల వసతి కేంద్రంలో 17 మంది ఉన్నారని, 60 మందికి వసతి కల్పించేందుకు ఇక్కడ అవకాశం ఉందని, మహిళలు, పురుషులకు వేరువేరుగా డార్మెటరీలతో పాటు, టాయిలెట్ సౌకర్యం ఉన్నాయని తెలిపారు. నిరాశ్రయుల వసతి గృహంలో ఉన్న వారికి వివిధ ఎన్జీవోలు భోజన సదుపాయాలు కల్పిస్తున్నాయని తెలిపారు.ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి తో పాటు ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, జిజిహెచ్ డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ నగేష్,తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.

**ప్రభుత్వ పథకాల లబ్ధిలో ప్రజలు ఇబ్బందులకు గురి వద్దు**

ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందడంలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా జిల్లా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ బ్యాంకులలో ప్రజలు ,ప్రభుత్వ శాఖలు నిర్వహించని బ్యాంక్ అకౌంట్లలో సుమారు 66 కోట్ల రూపాయలు ఉన్నాయని, అందులో ప్రభుత్వ శాఖలకు సంబంధించి 20 కోట్ల రూపాయలు ఉండగా, తక్కినవి ప్రజలకు సంబంధించిన వినియోగించని ,మరిచిపోయిన ఖాతాలు ఉన్నాయని ,వాటిని సాధ్యమైనంత త్వరగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. యూరియా విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

త్వరలోనే జిల్లాకు రవాణా కమిషనర్ రానున్నారని, ఈ సందర్భంగా జిల్లాలో చిట్యాల అండర్ పాస్,రహదారుల పై ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితరు అంశాలపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణం పీడీ రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, దేవరకొండ ఆర్ డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు సత్వరమే పరిష్కారం



## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలన్నారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రైవేట్ భవనాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల వివరాలను సమర్పించాలని తెలిపారు. అట్టి భవనాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను తక్షణమే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మార్చుకోవాలని, లేనిచో 2026 జనవరి 1 నుండి అట్టి కార్యాలయాలకు అద్దె చెల్లింపులు నిలిపివేయబడతాయని తెలిపారు. త్రైమాసికంలో వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, ఏ శాఖలోను అసంపూర్తిగా పెండింగ్ పనులు ఉండకూడదన్నారు.

**గురుకులాల ప్రవేశ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ...**

తెలంగాణ ప్రభుత్వం 2026/27 విద్యా సంవత్సరంకు సంబంధించి ఎస్‌సి, ఎస్‌టి, బిసి అలాగే జనరల్ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల కొరకు అలాగే 6 నుండి 9వ తరగతి బ్యాక్‌లాగ్ ఖాళీల కొరకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. చివరి తేది. 21.01.2026 అని పరీక్ష తేది. 22.02.2026న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.09 గంటల వరకు ఉంటుందని దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పించాలని వివరించారు. దరఖాస్తు చేసుకునేందుకు కులం, ఆదాయం, ఆధార్, బర్త్‌సర్టిఫికెట్, పాస్ ఫోటో, స్టడికండక్ట్ వివరాలు సమర్పించాల్సి ఉంటుందని విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 54 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఆర్‌డిఓ వేణుమాదవ్, డిఎఫ్ఓ సతీష్, మహిళా సంక్షేమ అధికారి కె నర్సింహారావు, హౌజింగ్ పిడి సిదార్థ, జడ్పి డిప్యూటి సిఈఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.





# వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న స్వర్ణగిరి

**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రసిద్ధ వైష్ణవక్షేత్రం స్వర్ణగిరి వైకుంఠ ఏకాదశి వేడుకలకు అంగరంగ వైభవంగా ముస్తాబవుతున్నది. ఆలయంలోని మంటప, గోపుర, ప్రాకారాలను విద్యుత్ దీప కాంతులతో, సుగంధ భరిత పుష్పాలతో అలంకరించారు. దశావతారాలు, రామాయణ భారత భాగవతాలలోని ఘట్టాలను సుందరంగా నెలకొల్పారు. అధిక సంఖ్యలో భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని చలువ పందిళ్లు, క్యూ లైన్లు, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారు. స్వామివారి ప్రసాదాలను పొందేందుకు వీలుగా తాత్కాలిక కౌంటర్‌లను ఏర్పాటు చేశారు.

# యువనేత అభిలాష్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** దేవరకొండ ఎమ్మెల్యే నేనావాత్ బాలు నాయక్ జ్యోతి ప్రసన్నల కుమారుడు, కాంగ్రెస్ యువనేత నేనావత్ అభిలాష్ నాయక్‌కు జన్మధినం సందర్బంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో అభిలాష్ నాయక్ జన్మధిన శుభాకాంక్షలు తెలిపి బొకేను అంధజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సేవానాయక్, రమావత్ సరస్వతి రవి, ఉపసర్పంచ్ కొర్ర నాగరాజు, చిన్నఅడిశర్లపల్లి 7వ వార్డు సభ్యులు ఇస్లావత్ సురేష్ నాయక్, చేపూరి కార్తీక్, ఖదీర్, పెద్దిశెట్టి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నట్టల నివారణ మందులు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా రెండు కాలాలకు సరిపడే విధంగా మందులు వేయడం జరిగిందని అధికారులు తెలిపారు. మందుల వల్ల పశువులు ఆరోగ్యంగా ఉండి నట్టలు తదితర వ్యాధుల బారిన పడకుండా ఉంటాయని పేర్కొన్నారు. సీజనల్‌గా వచ్చే ఇతర వ్యాధుల నివారణకు అవసరమైన టీకాలు కూడా వేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని గొర్రెలకాపరులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమాంలోగ్రామ సర్పంచ్ దిగోజు లత,వెంకటాచారి,ఉపసర్పంచ్ ఓర్సు మంజుల శ్రీను , పశుసంవర్ధక శాఖ సిబ్బంది శ్రీశైలం పాల్గొన్నారు.

